


## కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలే

కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు పడ్డాం. రోజుకు 4, 5 గంటలే కరెంటు ఇచ్చేవారు. అది కూడా అర్ధరాత్రి కరెంటు ఇచ్చేవారు. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నడు. కరెంటు ప్రమాదాలు తప్పినాయి అందుకే తెలంగాణ పార్టీకి ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటాం. కంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ దొంగకరెంటే దిక్కవుతుంది.

*– మానునాయక్, రైతు, గవ్వలపల్లి తండా, చిన్నశంకరంపేట మండలం*



## 24 గంటల కరెంటు వస్తున్నది

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మూడు, నాలుగు గంటల కరెంటు ఇచ్చేవారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 24 గంటలు నిరంతరంగా కరెంటు వస్తున్నది. దీంతో పంటలు, తోటల సాగుకు నీళ్లు సరిపోతున్నాయి. పాస్ పుస్తకాల కోసం ఆఫీసు , ఎమ్మార్వో చుట్టూ తిరిగేటోళ్లం. ధరణి వచ్చాక ఉన్న ఇంటికొచ్చి పాస్ పుస్తకాలు ఇస్తున్నారు. రైతు బంధు డబ్బులు కూడా అకౌంట్‌లో పడిపోతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో అంతా బాగానే ఉంది.

*– అబ్రబోయిన బీమయ్య రైతు, గాజిరెడ్డిపల్లి, హవేళీఘనపూర్ మండలం*



# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే..

- ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- మోసగాళ్లను నమ్మితే నట్టేట మునగడం ఖాయం
- కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మొద్దు
- అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు
- కాంగ్రెస్ ఇచ్చేవన్నీ దొంగ హామీలు, ఝూటా మాటాలే
- అప్రమత్తంగా ఉంటూ ఓటుతో బుద్ధి చెప్పాలి
- మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



ర్యాలామడుగులో మాట్లాడుతున్న ఎమ్మెల్యేఅభ్యర్థి  పద్మాదేవేందర్ రెడ్డి



పేరూరులో కాంగ్రెస్ బీజేపీ కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న  పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ రూరల్ నవంబర్ 25: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఆగం కావాల్సిందేనని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. శనివారం మెదక్ మండలంలోని ర్యాలమడుగు, పేరురూ, మాచవరం, మంబోజిపల్లి, హవేళీఘనపూర్, నాగాపూర్ బొగుడబైపతిపూర్, శాలీపేట్, బొగుడభూపతిపూర్ తండా, శాలీపేట్ చౌట్లపల్లి, ఔరంగబాద్ తండా గ్రామాల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై పూలు చల్లుతూ స్వాగతం పలికారు. గ్రామంలో ర్యాలీగా వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. పద్మాదేవేందర్‌రెడ్డిని మహిళలు ఆడబిడ్డగా ఆదరించి పసుపు కుంకుమ అందజేశారు. ఓటు వేసి తనను గెలిపించాలని పద్మాదేవేందర్‌రెడ్డి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చేవన్నీ దొంగ హామీలేనని, చెప్పేవన్నీ ఝూటా మాటాలేనని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుబీమా, రైతు బంధు, ఉచిత కరెంటు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. 24 గంటలు కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారో 3 గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటు వేస్తారో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూములు రెగ్యులరైజ్  చేస్తామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకంలో అర్హులైన మహిళలకు నెలకు రూ.3వేలు, రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఆసరా పింఛన్లు రూ.5016కు పెంచుతామన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి హన్మంత్‌రావు మెదక్ ప్రజలకు ఏమి చేశారని ప్రశ్నించారు. 13 ఏండ్ల నుంచి ప్రజలకు దూరం ఉండి, ఓట్లప్పుడు వచ్చి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అడుగుతున్నాడని, ఎన్నికలు వస్తున్నాయంటే వచ్చే వాళ్లను నమ్మొద్దన్నారు. మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే మీ బిడ్డ కావాలా , పరాయి వాళ్లు కావాలా, ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి  రోహిత్‌కు మోటర్‌కు మీటర్‌కు తేడా తెలియదన్నారు. మెదక్ నియోజకవర్గ ప్రజల గురించి ఏమి తెలుసన్నారు. పేద ఇంటి ఆడపిల్లలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్ తదితర కార్యక్రమాలు, దళితులకు దళితబంధు తదితర వినూత్న పథకాలు చూపెట్టి, దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచేలా కేసీఆర్ చేశారన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ రూ.5 లక్షల కేసీఆర్ బీమా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. ఆసరా పింఛన్లు 2024 నుంచి రూ.5016కు పెంచునున్నట్లు తెలిపారు. కేసీఆర్ పాలనలో కరెంట్ కష్టాలు పోయాయని, చెరువులు బాగు చేసుకోవడంతోపాటు చెక్‌డ్యామ్‌లు నిర్మించుకున్నామన్నారు.  సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



హవేళీఘనపూర్ గ్రామంలో పద్మాదేవేందర్‌రెడ్డికి సన్మానాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

### బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పేరూరులో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలకు చేరారు. వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి వస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రచారంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, మెదక్ ఎంపీపీ యమున, హవేళీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, మెదక్ పీఏసీఎస్ చైర్మన్ చిలుముల హన్మంత్‌రెడ్డి, మాచవరం పీఏసీఎస్ చైర్మన్ సీతారామయ్య, రైతు బంధు మండల అధ్యక్షుడు కిష్టయ్య సర్పంచ్‌లు రజని భిక్షపతి, ప్రభాకర్, వెంకటేశం, ఎంపీపిటీసీ మానసరాములు, నాయకులు నర్సింహారెడ్డి, జయరాంరెడ్డి, సాంబశివరావు, సుబ్బారావు, శ్రీనివాస్, ఏగొండ, యాదాగౌడ్, యాదగిరి, నగేశ్, నర్సింలు, శ్రీనివాస్, నవీన్, సతీశ్ పాల్గొన్నారు



మంబోజిపల్లిలో  మాట్లాడుతున్న ఎమ్మెల్యేఅభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



హవేళీఘనపూర్ మండలం నాగాపూర్‌లోని ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు, నాయకులు



హవేళీఘనపూర్ మండలం నాగాపూర్‌లో ప్రచారంలో మహిళలు, నాయకులు



హవేళీఘనపూర్‌గ్రామంలో మంగళ హారతులు,సన్మానలతో బొట్టు పెట్టి స్వాగతం